వాడవాడలా గాంధీ జయంతి

సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని నేతలు కొనియాడారు. సోమవారం నియోజకవర్గంలో గాంధీ జయంతి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నేతలు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అహింసా మార్గంలో గాంధేయ మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు గాంధీ అని అన్నారు. మతాలు, కులాలు ఒకటే అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సత్యాగ్రహం, అహింస, నిజాయితీ వంటి మార్గలను ఎంచుకొని అటువైపు ప్రజలను భాగస్వామ్యం చేసి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు.

మహాత్ముడికి ఘన నివాళి



జవహర్‌నగర్‌లో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్ కావ్య, కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



పోచారం మున్సిపాలిటీలో నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, చైర్మన్ కొండల్‌రెడ్డి



ఘట్‌కేసర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, కమిషనర్ సాబేర్ అలీ



అవుషాపూర్‌లో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్



కొర్రెములలో సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, ఎంపీటీసీ వినోద



అవుషాపూర్‌లో నివాళులర్పిస్తున్న విశ్రాంత కలెక్టర్ ఎంవీ రెడ్డి, చిత్రంలో సర్పంచ్ కావేరిమశ్చేందర్‌రెడ్డి



మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నేతలు, అధికారులు



రావల్‌కోల్‌లో గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

గాంధీ కలలను నిజం చేస్తున్న సీఎం కేసీఆర్



సాక్షి, మేడ్చల్ జిల్లా: మహాత్మా గాంధీ కలలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని జిల్లా మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాష్ట్రంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ ఒక్కటే కాకుండా గృహలక్ష్మి, దళిత, బీసీ, మైనార్టీ బంధులతో పాటు రైతులకు పంట పెట్టుబడి సాయం కోసం రైతుబంధు పథకం, పింఛన్లు.. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కేసీఆర్ అమలు పరుస్తున్నారన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లిలో నిర్మించిన 3,214, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని బండ్లగూడలో నిర్మించిన 1,964 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి మల్లారెడ్డి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొందిన లబ్ధిదారులంతా జీహెచ్ఎంసీ పరిధిలోని చార్మినార్, మలక్‌పేట, ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందినవారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. సంబంధించిన లబ్ధిదారులక్షు ఇటీవల డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగారం మున్సిపాలిటీలోని నిరుపేదలకు 10 శాతం ఇళ్లు కేటాయించాలని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు మల్లారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ని గెలిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్, దమ్మాయిగూడ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రెండు మున్సిపాలిటీల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు హేయం

మేడ్చల్‌రూరల్: ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బీజేపీ నాయకులను ఏ కార్యక్రమం ఉన్నా ముందస్తు అరెస్టులు చేయించి మంత్రి మల్లారెడ్డి రాక్షసానందం పొందుతున్నారని బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గాంధీ విగ్రహావిష్కరణ సందర్భంగా బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడంపై మండిపడ్డారు. మున్సిపాలిటీలో ప్రజలకు ఇబ్బంది కలిగేలా భారీ గాంధీ విగ్రహం రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. తమ రాజకీయాల కోసం మహనీయుల విగ్రహాలను అడ్డుపెట్టుకుని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న నాయకుల దిశానిర్దేశం చేయాల్సిన మంత్రి మల్లారెడ్డి వారికి అండగా ఉండి విగ్రహావిష్కరణలు చేయడం సరికాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఏర్పాటు చేసిన విగ్రహాలను మరోచోటికి మార్చే వరకు న్యాయస్థానాలు, ఇతర మార్గాల్లో పోరాటం చేస్తామని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు క్రిష్ణాగౌడ్, కావేరి శ్రీధర్, మహేశ్, శ్రీకాంత్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు

మంత్రి మల్లారెడ్డిపై పీఎస్‌లో ఫిర్యాదు

మేడ్చల్: అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ నాయకులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ప్రారంభించారని మంత్రి మల్లారెడ్డిపై గుండ్లపోచంపల్లికి చెందిన మాజీ సర్పంచ్ బీఆర్‌ఎస్ నేత బేరి ఈశ్వర్ పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. గాంధీ జీ విగ్రహాన్ని అంబేద్కర్ విగ్రహం పక్కన, రోడ్డుపై, మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయడాన్ని తప్పుబడుతూ ఈశ్వర్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా న్యాయస్థానం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహానికి ప్రారంభోత్సవం చేశారు. విగ్రహాన్ని ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి, ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్‌ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ భర్త మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, ఐఈ శాఖా కమిషనర్, మున్సిపల్ కమిషనర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్



విగ్రహావిష్కరణలో ప్రజలు

మేడ్చల్‌రూరల్: జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ల ఆశయ సాధనకు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సోమవారం మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో ఓ పక్క అంబేడ్కర్ మరో పక్క గాంధీ భారీ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అన్నారు. మహనీయులు కన్న కలలను ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పల్లె, పట్టణాల్లో డంపింగ్‌యార్డు, వైకుంఠదామం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలు, తాగునీరు, సాగునీరు, పెన్షన్లు, డబుల్ ఇళ్ల వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారి కలలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోకరం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, ఎంపీపీ రజిత, జెడ్పీటీసీ శైలజ, కౌన్సిలర్లు హేమంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మల్లిఖార్జున్ ముదిరాజ్, బాల్‌రాజ్, వీణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు దయానంద్‌యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహావిష్కరణలో మంత్రి మల్లారెడ్డి, నాయకులు

కేసీఆర్ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి



గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట్: సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శామీర్‌పేట్ మండల పరిధి మురహరిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, మహిళా భవన్, దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గ్రామ సర్పంచ్ భాస్కర్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అంతకుముందు నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ, అంబేడ్కర్, వివేకానంద, గ్రామ పంచాయతీకి స్థలం ఇచ్చిన దాత తిలకం గోపాల్‌రావుల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం దాతలను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో నడుస్తున్న సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆయన కలలు సాకారం చేస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిత, వైస్ ఎంపీపీ సుజాత, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రెండు పడకల ఇళ్ల దీక్ష భగ్నం

ఘట్‌కేసర్: వెంకటాపూర్‌లో నిర్మించిన రెండు పడకల ఇళ్లను స్థానికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు రెండు పడకల ఇళ్ల సముదాయం వద్ద చేపట్టిన నిరసన దీక్షను పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి భగ్నం చేశారు. దీక్ష స్థలంలో ఉన్న మహిళలను తప్పించి నిద్రిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణగౌడ్, వినోద్‌తో సహా 20 మంది స్థానిక యువకులను అదుపులోకి తీసుకొని జవహర్‌నగర్ పీఎస్‌కు తరలించారు. తోపులాటలో ఎంపీపీకి అధిక రక్తపోటు రావడంతో నారపల్లిలోని వజ్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. జవహర్‌నగర్ పీఎస్‌లో ఉన్న ఉప సర్పంచ్‌తో పాటు యువకులను సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు.

డబుల్ ఇళ్లను స్థానికులకు కేటాయించాలి



మహిళల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న మశ్చేందర్‌రెడ్డి, జయచంద్ర తదితరులు

ఘట్‌కేసర్: వెంకటాపూర్‌లో నిర్మించిన రెండు పడకల ఇళ్లను స్థానికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామస్తులు రెండు పడకల ఇళ్ల సముదాయం వద్ద స్థానిక మహిళలు ఆదివారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మశ్చేందర్‌రెడ్డి, బస్వరాజ్, సీపీఐ నాయకులు శ్రీనివాసులు, జయచంద్ర, ఈశ్వర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలని చూడకుండా అర్ధరాత్రి దాడి చేయడం, సిగ్గుచేటని, దీక్ష చేపట్టిన ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణగౌడ్, స్థానిక యువకులను అరెస్ట్ చేయడం అమానుషం అన్నారు. స్థానికులకు ఇళ్లు కేటాయించేంత వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు.

డబుల్ ఇళ్ల కేటాయింపులో అవినీతి, అక్రమాలు

అల్వాల్: రాష్ట్రంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి కేటాయింపులో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్ డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు పథకాలను సక్రమంగా ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని నిరాహార దీక్షలు చేపట్టారు. సోమవారం అల్వాల్‌లోని ఈ సేవ కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్స్ కేటాయింపులో లంచాలు తీసుకొని అనర్హులకు కేటాయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇంటి స్థలం ఉన్న వాళ్లకు సైతం రెవెన్యూ మున్సిపల్ అధికారులు గృహలక్ష్మి కింద ఇచ్చే రూ.3 లక్షలను ఇవ్వకుండా అనర్హులకు కేటాయిస్తున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, అల్వాల్ మండల కార్యదర్శి కె.సహదేవ్, సహాయ కార్యదర్శులు సల్మాన్‌బేగ్, పి.చంద్రయ్య, డి.జంగయ్య, బి.నరేంద్రచారి, కే.రవి చంద్రన్, ఇమ్రాన్, వై.వెంకటేష్, ఎండీ కరీం, ఖాజా పాల్గొన్నారు.

ఉప్పల్ నాదే..

కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

కాప్రా: కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా అధిష్ఠానం తననే ప్రకటిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఆ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. గాంధీ జయంతి సందర్భంగా కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. ఈ సారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని.. ఉప్పల్ టికెట్ తనకు వస్తుందన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయనే ప్రచారంపై ఆయనను అడగ్గా రేవంత్‌రెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేస్తే అంతకన్నా సంతోషం మరొకటి లేదని.. స్వచ్ఛందంగా తాను తప్పుకుని తమ అధినేత రేవంత్‌రెడ్డికి సంపూర్ణ మద్దతుతో గెలిపించుకుంటామన్నారు. ఎలాగో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే కావున తనను కడుపులో పెట్టుకుని పార్టీ చూసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఉప్పల్‌కు వచ్చే అవకాశం కనిపించడంలేదని, వస్తే మాత్రం తనకంటే సంతోషం వ్యక్తం చేసే వారు మరొకరు ఉండరన్నారు. ఉప్పల్ టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అతి త్వరలో ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరి కలు ఉంటాయని, ఓ మాజీ కార్పొరేటర్‌తో పాటు ఇంకొందరు పెద్ద నాయకులు కూడా వచ్చే అవకాశాలున్నట్లు రాగిడి లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు.

క్లుప్తంగా...

నేడు మంత్రి పర్యటన

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలో మంగళవారం మంత్రి మల్లారెడ్డి పర్యటించనున్నారు. మైసమ్మగూడ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పెంటయ్య ముదిరాజ్ తెలిపారు.

మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు



ఎన్ఎఫ్‌సీనగర్‌లో సీసీ పనులను పర్యవేక్షిస్తున్న వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని ఎన్‌ఎఫ్‌సీనగర్ ఒకటో వార్డు సీ–2 సంప్ వద్ద మల్లారెడ్డి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్‌ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, రమేశ్, నర్సింగ్‌రావు, కన్యకుమారి, స్థానికులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



అవుషాపూర్‌లో ఆర్థిక సాయం అందజేస్తున్న కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్

ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్ట్ అండగా నిలిచింది. గ్రామంలో మృతి చెందిన జయమ్మ, రాములు, శంకరయ్య, నర్సింహ కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్యయాదవ్, రైతుబంధు జిల్లా సభ్యుడు భిక్షపతిగౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్ మృతుల నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ట్రస్ట్ తరపున ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు చొప్పున రూ.20 వేలు అందజేశారు. వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, వీరేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు

టీ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్



నాగారంలో మాట్లాడుతున్న టీ పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్

కీసర: కాంగ్రెస్ గెలుపుతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని, 1200 మంది అమరుల సాక్షిగా తెచ్చుకున్న తెలంగాణ పాలనలో ప్రజలు అవస్థల పాలవుతున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నాగారం మున్సిపాలిటీలో ఆదివారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓంసాయి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీఆర్‌ఎస్ నాయకులు భూకబ్జాలు, అవినీతికి పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడు విగ్నేశ్, సతీశ్‌గౌడ్, సంతోశ్, మల్లేశ్, శివరాంరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



మైనంపల్లికి ఘన స్వాగతం

మల్కాజిగిరి: కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నగరానికి చేరుకున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆనంద్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు జీఎస్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్ ఆధ్వర్యంలో ఎయిర్‌పోర్ట్‌కు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



స్టేడియంలో .. నెట్‌వర్క్ సేవల్లో ఎయిర్‌టెల్ టాప్..

సాక్షి, సిటీబ్యూరో: మొబైల్ నెట్ వర్క్ సంబంధించి వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందించడంలో భారతి ఎయిర్‌టెల్ ముందుంది. ఈ విషయాన్ని ఓపెన్ సిగ్నల్ రిపోర్ట్ నివేదిక వెల్లడించిందని సంస్థ ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. క్రికెట్ కప్ జరుగనున్న నేపథ్యంలో ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో 5జి నెట్ వర్క్ సేవలను వేగంగా, నాణ్యమైన రీతిలో అందించడంలో ఎయిర్‌టెల్ అగ్రగామిగా ఉందని, తద్వారా వినియోగదారులకు నాణ్యమైన లైవ్ వీడియో స్ట్రీమింగ్ అనుభవాన్ని అందించగలుగుతోందని నివేదిక తేల్చిందని వివరించారు.